
ప్రజాశక్తి

శుక్రవారం 1 ఆగస్టు 2025 | 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి



తిరుపతిలో సంతకాల సేకరణ చేస్తున్న నాయకులు



పలమనేరులో ఇంటింటి ప్రచారంలో సిపిఎం నాయకులు

- **తిరుపతిలో సంతకాల సేకరణ**
- **పలమనేరులో ఇంటింటి ప్రచారం**

ప్రజాశక్తి- తిరుపతి టౌన్

స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని, రాబోయే రోజుల్లో సామాన్యుడు కరెంటు బిల్లు చెల్లించలేక చీకటిలోనే మగ్గే పరిస్థితిని ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని, ఆ పరిస్థితికి రాకూడదంటే స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. గురువారం తిరుపతి నగరంలోని సుందరయ్య నగర్‌లో స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ ప్రజల చేత సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను దొంగల మాదిరిగా ఇళ్లల్లో ఎవరూ లేనప్పుడు వచ్చి బిగిస్తున్నారని, ప్రజల అంగీకారం ఆమోదం లేనిదే మీటర్లను అమర్చవద్దని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈనెల 28వ తేదీ విశాఖపట్నంలో విద్యుత్ అధికారులను ఆదేశించారని, 29వ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విద్యానంద్ మాత్రం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు త్వరగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించడం అంటే ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలందరూ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించకుంటే భారం తప్పదని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఎన్‌డి.రవి, సిపిఐ ఎంఎల్‌న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి పి.వెంకటరత్నం, సిపిఎం నాయకులు టి.సుబ్రమణ్యం, కే.వేణుగోపాల్, పి.సాయిలక్ష్మి, పి.హేమలత, పి.బుజ్జి, పి.చిన్న, ఎం.నరేంద్ర, ఎం.జయంతి, రామకృష్ణ, సిపిఐ నాయకులు శివ, ప్రమీల సిపిఐ ఎంఎల్‌న్యూ డెమోక్రసీ నాయకులు లోకేష్, అరుణ పాల్గొన్నారు.

పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై భారీ స్థాయిలో భారం మోపడానికి స్మార్ట్ మీటర్లు పెడుతున్నదని, దీని ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని పలమనేరులోని నీలకుంటలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆదాని మీటర్లు పెట్టడానికి సెకీ ఒప్పందం చేసుకున్న సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి, మంత్రులు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ మీటర్లు పెడితే పగలగొట్టండని ప్రసారం చేసిన వీళ్లు నేడు అధికారంలోకి వచ్చిన వెంటనే అదే సెకీ ఒప్పందాన్ని కొనసాగిస్తూ వేగంగా స్మార్ట్ మీటర్లు పెట్టడం దారుణమన్నారు. ఏరు దాటే వరకు మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ప్రస్తుత ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల వలన ప్రజలకి మూడు స్లాబ్లుగా విభజించి రేట్లు పెంచుతారని

2లో

(మొదటి పేజీ తరువాయి)

స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి

అదేవిధంగా రూ.5వేలు విలువ చేసే మీటర్లకు ప్రజల దగ్గర నుంచి రూ.14వేలు వసూలు ప్రక్రియ చేస్తున్నారని తెలిపారు. ఫోన్లు రీఛార్జ్ చేసే విధంగా కరెంటు బిల్లులు కూడా ఫోన్లో రీఛార్జ్ ముందుగా చేసుకోవాలని ఫోన్లో బ్యాలెన్స్ లేకపోతే కరెంటు కట్ అవుతుందని తెలిపారు. పేదలను చీకటిలో మార్చే పరిస్థితి నేడు ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, కార్పొరేట్ సంస్థ ఆదానికి లాభం చేకూర్చే విధంగా విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నారని, ప్రజలపై వేల కోట్లు భారంపడే స్మార్ట్ మీటర్లు ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే గతంలో జరిగిన విద్యుత్ పోరాటం లానే మరో విద్యుత్‌పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, పట్టణ నాయకులు రాజా, జయంతి హైదర్‌వలీ, సమీర్ పాల్గొన్నారు.

'బర్డ్'లో పేదలకు ప్రాధాన్యత ఇవ్వండి

డైరెక్టర్ జగదీష్‌కు సిపిఎం నేత కందారపు మురళి విజ్ఞప్తి



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: బర్డ్ ఆసుపత్రిలో పేదలకు ప్రాధాన్యతనిచ్చి, ఆపరేషన్లు ఆలస్యం కాకుండా చూడాలని బర్డ్ ఆసుపత్రి డైరెక్టర్ జి.జగదీష్‌కు సిపిఎం నేత కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. గురువారం జగదీష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కందారపు మురళి బర్డ్ ఆసుపత్రి పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సామాన్యులకు ప్రాధాన్యతనిచ్చి వారికి తోడ్పడేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దశలవారీగా ఆసుపత్రిని బలపరుస్తున్నామని, పేదలకు, సామాన్య ప్రజలకు బర్డ్ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.

అవయవ దానంపై అవగాహన



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరులోని పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పీసీఆర్ జూనియర్ కాలేజీలలో అవయవ దానంపై గురువారం అపోలో యూనివర్సిటీ హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అపోలో యూనివర్సిటీ ఫిజియోథెరపీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎల్. రమ్యకృష్ణ, అలైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం అధ్యాపకుడు అశోక్ పిఎం.రెడ్డి మాట్లాడుతూ... అవయవ దానమంటే మరో వ్యక్తి ఒక కొత్త జీవితం అందించడమని అన్నారు. ఒక మనిషి మరణం తర్వాత కూడా అతని అవయవాలు మరొకరికి జీవితం ఇవ్వగలవని, సమాజంలో దీనిపై చైతన్యం పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. అవయవ దానం ఎలా చేయాలి, ఎవరెవరికి సాధ్యం, దానికి సంబంధించిన నిబంధనలు ఏమిటి అనే అంశాలను విద్యార్థులకు వివరించారు. ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హసీనా, తదితరులు పాల్గొన్నారు.

'హోటల్‌కు డిఎంకు సంబంధం లేదు'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: బీఎన్ఆర్‌పేట ప్రాంతంలో ఉన్న హోటల్‌కు, 104 డీఎం ప్రతాప్‌కు ఎలాంటి సంబంధం లేదని 102 డ్రైవర్ హేమంత్ పేర్కొన్నారు. చిత్తూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం 102 (తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్) డ్రైవర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను 102లో డ్రైవర్‌గా పనిచేస్తూ చిత్తూరు మండలం బీఎన్ఆర్‌పేట ప్రాంతంలో చిన్న హోటల్ నడిపిస్తున్నానని, చిత్తూరు నగరం కట్టమంచికి చెందిన ప్రేమ అనే మహిళ నుంచి ఈ హోటల్‌ను వంట సామాన్లతో సహా కొనుగోలు చేసినట్లు తెలిపారు. గతవారం తనపై వచ్చిన ఫిర్యాదుపై విచారించి అధికారులు విధుల నుంచి తొలగించారన్నారు. ఈ హోటల్ నిర్వహణలో 104 డీఎంకు కూడా సంబంధాలున్నాయని పలువురు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని డీఎంకు హోటల్‌కు ఎలాంటి సంబంధం లేదని, కొందరు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆయన వివరించారు.

2న కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా



ధర్నాను విజయవంతం చేయాలని కోరుతున్న ఫ్యాప్టో నేతలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ బడులలో పనిచేసే ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి మినహాయించి బోధనకే పరిమితం చేయాలని, బోధనను హరించే యాప్లను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఎన్.మణి గండన్, సెక్రటరీ జనరల్ జి.మునీర్ అహమ్మద్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 2వ తేదీన చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం చేయడానికి ముందస్తు ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం గురువారం సాయంత్రం స్థానిక ఎన్‌జీవో హోంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యలను పరిష్కరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని, అనేక రూపాలలో అనేకసార్లు ఉద్యమాలు చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య రాష్ట్ర సంఘం పిలుపుమేరకు 2న చిత్తూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు. నాయకులు మదన్ మోహన్‌రెడ్డి, బి.అరుణ్ కుమార్, ముక్తార్ అహమ్మద్, రామచంద్రయ్య, గంటా మోహన్, జీవి రమణ, సమీర్, కె.శేఖర్, రంగనాథం, గణపతి పాల్గొన్నారు.

గృహనిర్మాణాలు వేగవంతం చేయాలి



జిల్లాలోని హౌసింగ్ అధికారులు మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): వారాంతపు లక్ష్యాలకు అనుగుణంగా ఎన్టీఆర్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పూతలపట్టు, జీడి నెల్లూరు, నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్టీఆర్ గృహ నిర్మాణాల పురోగతిపై హౌసింగ్ అధికారులు, డీఈలు, ఏఈలు, పీఆర్ ఏఈలతో ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ దశలలో ఉన్న గృహాలను, లేఅవుట్లను ప్రతిరోజు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులు ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని ఆదేశించారు. రోజువారీ లక్ష్యాలు పెట్టుకొని పనిచేయాలని, పురోగతి సాధించాలని సూచించారు. లబ్దిదారులను ప్రోత్సహించి నిర్మాణాల్లో ఆశాజనక ఫలితాలు సాధించాలని చెప్పారు. విద్యుత్, తాగునీరు, డ్రైన్లు, అప్రోచ్ రోడ్లు వంటి సాముదాయక మౌలిక వసతుల కల్పనకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గుత్తేదార్లతో మాట్లాడి పనుల్లో జోరు పెంచాలని చెప్పారు. పేస్ అథెంటికేషన్, స్టేజ్ అప్డేషన్ ప్రక్రియలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. ప్రతి ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ నెలకు రెండు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అప్పగించాలని ఆదేశించారు. అదే విధంగా నెలకు నాలుగు ఇళ్ల వివిధ దశలలో ఉన్న ఇళ్ల నిర్మాణం పనులు పురోగతి సాధించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్ల వివరాలను సంబంధిత లబ్దిదారులు తెలియజేయాలని చెప్పారు. వివిధ లేఔట్ లలో పలు సమస్యలపై ఆరా తీశారు, అప్రోచ్ రోడ్ల కొరకు, విద్యుత్ సౌకర్యం కొరకు, తాగునీటి కొరకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నాకు నివేదికలు అందజేసిన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, హౌసింగ్ నిర్మాణాల గురించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ఆదేశించారు. హౌసింగ్ అక్కర్లేని లబ్దిదారుల జాబితాను హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్సీ, బీసీ వర్గాల వారికి రూ.50వేలు, ఎస్టీలకు రూ.75వేలు ప్రభుత్వం అందిస్తున్న అదనపు సాయంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. డీఈలు రాఘవయ్య, యోగమత్య నాయుడు, హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

పలమనేరు చేరుకున్న మంత్రి



ప్రజాశక్తి- పలమనేరు: రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి గురువారం సాయంత్రం పలమనేరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటిలో చేరుకున్నారు. 1వ తేదీ శుక్రవారం బైరెడ్డిపల్లి మండలంలో జరగనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు.

మాతా శిశు మరణాలను నివారించాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మాత శిశు మరణాలు రాకుండా ఉండాలంటే గర్భస్థ సమయం నుంచి అందించాల్సిన సేవలు తప్పక ఇవ్వాలని, హాస్పిటల్‌లో కాన్పులు, బయట కాన్పులు కాంప్లికేషన్స్ ఉన్న వాటిని వెంటనే ఎస్ఎన్‌సియుకి రిఫర్ చేసి చికిత్స అందించాలని వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారిని డాక్టర్ సుధారాణి అన్నారు. గురువారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కాన్పులన్నీ తప్పనిసరిగా పిహెచ్సి, సిహెచ్సిల్లో చేయాలని హైరిస్క్ కేసులు మాత్రం జిల్లా ఆసుపత్రికి వారం ముందు రెఫర్ చేయాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్ ద్వారా కాన్పులు చాలా తక్కువ ఉండాలని తెలిపారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ లేకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అబార్షన్‌పై నిఘా పెట్టి ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆర్‌సిహెచ్, ఐడికి అభ ఐడి తప్పనిసరిగా 100శాతం లింక్ చేయాలి సూచించారు. రాబోవు సీజన్ వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగి, గున్యా, డయేరియల్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళికతో ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఎలాంటి మరణాలు సంభవించకుండా చూడాలన్నారు. పిసిపిఎన్‌డిటి యాక్ట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. డాక్టర్లు వెంకట ప్రసాద్, అనిల్ కుమార్, సుదర్శన్, ప్రవీణ, అనుష పాల్గొన్నారు.



కట్టమంచి శ్మశానవాటిక పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

నగరపాలక పరిధిలోని కట్టమంచి శ్మశాన వాటికను కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ గురువారం పరిశీలించారు. స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు.. కమిషనర్, ఎంహెచ్వో డాక్టర్ పి.లోకేష్, ఎసీపీ నాగేంద్రలతో కలిసి పరిశీలించారు. శ్మశానంలో స్థలం కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. శ్మశానంలో ముళ్లకంపలతో నిండిన స్థలాలను శుభ్రం చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలతో జేసీబీతో ముళ్లపొదలు తొలగించే పనులు ప్రారంభించారు. అనంతరం కమిషనర్ హైరోడ్డులో మండీ వీధిలో పర్యటించారు. డ్రైనేజ్ సమస్య పరిష్కారంపై అధికారులతో చర్చించారు. కాలువల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్గదర్శులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలి: సిఎస్

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: పీ4 కార్యక్రమంలో మార్గదర్శులు స్వచ్ఛందంగా భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాష్ట్ర సెక్రటేరియట్ నుండి పీ- 4 కార్యక్రమం, ప్రభుత్వ సేవల పట్ల ప్రజల సంతృప్తి స్థాయి, అన్న క్యాంటీన్ల నిర్వహణ, పారిశుధ్యం, బహిరంగ ప్రదేశాలలో మహిళలకు రక్షణ, మాదకద్రవ్యాల నిర్మూలన, తదితర అంశాలపై వివిధ శాఖల రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎస్ సమీక్షించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి పాల్గొన్నారు. పీ4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మార్గదర్శకులపై ఎటువంటి ఒత్తిడి చేయకుండా వారికి వారే స్వచ్ఛందంగా పీ-4 కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలపట్ల ప్రజల సంతృప్తి స్థాయిపెంచేలా పనిచేయాలన్నారు. అన్న క్యాంటీన్ల ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలూ, పట్టణాలలో సంపూర్ణ పారిశుద్ధ్య పరిస్థితులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా లో పి-4 కార్యక్రమంలో మార్గదర్శులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా స్వచ్ఛందంగా పాల్గొనేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రభుత్వ సేవల పట్ల ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి): పాఠశాల విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని చిత్తూరు డివైఈవో ఇందిర ప్రధానోపాధ్యాయులు లలితకు సూచించారు. గురువారం మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ఫ్లేస్‌ను సందర్శించారు. పాఠశాలలోని అన్ని తరగతులను పరిశీలించారు. సుమారుగా రెండు గంటలు పైగా పాఠశాలలో ఉండి పదవ తరగతి విద్యార్థుల్లో ముచ్చటించి మధ్యాహ్నం భోజనం పరిశీలించి భోజనం రుచి చూశారు. అలాగే పిల్లల డైనింగ్ హాల్‌లో భోజనాలు చేయడం, భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో సమావేశమై టీచర్స్ హ్యాండ్ పుస్తకాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల వాతవరణం ఆహ్లాదకరంగా ఉందని రాబోవు పదవ తరగతి పరీక్షల్లో 590 మార్కులు రావడానికి ఉపాధ్యాయులు విద్యార్థులను నిరంతం చదివించే బాధ్యత తీసుకోవాలన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డివైఈవో



అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కొండల్ గౌడ్

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : పాలసముద్రం మండలం హాట్ సన్ డెయిరీలో రీజినల్ డెయిరీ ఆఫీసర్ గా పనిచేస్తున్న కొండల్ గౌడ్ (35) అనుమానాస్పద స్థితిలో వ్యవసాయ బావిలో మృతదేహమై తేలిన సంఘటన ఎస్ఆర్ పురం మండలంలో గురువారం చోటు చేసుకుంది .పోలీసుల కథనం మేరకు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మహబూబ్ నగర్ సంగమ్మ పల్లె గ్రామానికి చెందిన జగ్గయ్య కుమారుడు కొండల్ గౌడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గం పరిధిలో కార్వేటి నగరం మండలం కొల్లాగుంట గ్రామంలో నివాసం ఉంటూ పాలసముద్రం మండలంలోని హాట్ సన్ డెయిరీలో రీజినల్ డెయిరీ ఆఫీసర్ గా విధులు నిర్వహించేవాడు.ఇతను మంగళవారం రాత్రి ఎస్ఆర్ పురం మండలంలోని పెద్ద కొండపల్లి డైరీ సెంటర్ లో తన వీధులను ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే దారిలో అంకనపల్లి గ్రామం సమీపాన వ్యవసాయ బావిలో కాలుజారి పడి మృతి చెందారు. బుధవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హైదరాబాదులోని మృతుని బంధువులకు సమాచారం అందించారు . గురువారం వ్యవసాయ భావించి మృతదేహాన్ని వెలికి తీశారు. కుటుంబ సభ్యులు అనుమానాస్పద మృతిగా ఉందని అనుమానంతో ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బ్రేక్స్ ఇండియా పరిశ్రమలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- నాయుడుపేట రూరల్: నాయుడుపేట మండలం, మేనకూరు సెజ్ ప్రాంతంలో బ్రేక్స్ ఇండియా పరిశ్రమలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నా కార్మికుడు మృతి చెందిన ఘటన గురువారం వెలుగు చేసింది. వైరింగ్ లాగడానికై సంపు పైకెక్కి లాగుతున్న సమయంలో సంపులో పడి పోవడంతో, అక్కడ ఉన్న కార్మికుడు చూసి సాటి కార్మికులను సహాయంతో పైకి లాగి అంబులెన్స్‌లో నాయుడుపేట ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతి చెందాడని ధృవీకరించారు. ఇతను గుంటూరు జిల్లాకు చెందిన శ్రీరామ్ (21) అని తోటి కార్మికులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు పుత్తూరు డీఎస్పీ రవికుమార్, సీఐ రవీంద్ర ఆధ్వర్యంలో పుత్తూరు, కెవీబీ పురం, పిచ్చాటూరు ఎస్సైలు, జిల్లా క్రైమ్ సిబ్బంది సమన్వయంతో విస్తృత తనిఖీలు చేపట్టి, అంతర్రాష్ట్ర దొంగల ముఠాకు చెందిన నలుగురు నిందితులను గురువారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 190 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.3 కిలోల వెండి వస్తువులు, రెండు మోటార్‌సైకిళ్ల, దొంగతనానికి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ మొత్తం విలువ రూ.20.40 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితులపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో 50కి పైగా చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు. ఇంకా ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ ఆపరేషన్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు.

పది మంది ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన పది మంది స్మగ్లర్లు ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి గురువారం తీర్పు వెలువరించారు. ఆర్ఎస్ఎస్టీఎఫ్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో ఎర్రచందనం అక్రమ రవాణా కేసులు నమోదై కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇందుకు సంబంధించిన పకడ్బందీగా సాక్ష్యాధారాలను కోర్టు వారికి అందించి నిందితులకు శిక్షపడేలా చేశారన్నారని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ పదిమంది ముద్దాయిలపై 59/2019 గా కేసు నమోదు చేశామన్నారు. తమిళనాడులోని తిరువన్నామలై, వేలూరు జిల్లాలకు చెందిన 1. సి.విశ్వనాథన్, 2. డి.సేతు, 3. డి.రమేష్, 4. ఎం.సంపత్, 5. వి.రత్నం, 6. ఎం.బూఛాయాన్, 7. జె.కుమార్, 8. సి.ప్రభు 9. ఎం.సురేష్, 10.సి.రామర్ కాగా, వీరు ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పెరుమాల్లపల్లి బీటు, టీఎన్ పాలెం సెక్షన్ ఎస్వీఎన్పీ డివిజన్ లో పట్టుబడ్డారన్నారు. కోర్టుకు హాజరు కానీ ప్రభు అనే నిందుతుడికి నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేశారన్నారు. కోర్టు ఆదేశాలు మేరకు 9 మందిని నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించామన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:

అలిపిరి లగేజీ సెంటర్ వద్ద ఓ గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు అలిపిరి లగేజ్ సెంటర్ ముందు 45 సంవత్సరాలు వయసుగల ఓ మహిళ మృతి చెంది ఉండడాన్ని స్థానికులు కనుగొని, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. ఆమె వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని మహిళగా భావించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువులో మహిళ మృతదేహం కలకలం

ప్రజాశక్తి- కార్వేటినగరం:

కోటచెరవులో మహిళా మృతదేహం తేలుతూ కనిపించిన సంఘటన గురువారం కలకలం రేపింది. సీఐ హనుమంతప్ప సంఘటా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ గత కొన్నాళ్లుగా కార్వేటినగరంలోని వేణుగోపాలస్వామి ఆలయం, నగర వీధుల్లో మతి స్థిమిత్తం లేకుండా తిరుగుతున్న మహిళా గుర్తిం చామన్నారు. ఆమె మల విసర్జన కోసం చెరువు వద్దకు చేరుకు కాలుజారి పడి మృతి చెంది ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - తిరుపతి సిటీ:

ఎస్వీ జూ పార్కు రోడ్డులోని అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు అలిపిరి– చెర్లోపల్లి బైపాస్ రోడ్డులోని అటవీ ప్రాంతంలో 55 నుంచి 60 సంవత్సరాలు వయసు గల ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకొని ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి-పలమనేరు రూరల్ (గంగవరం): ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని పలమనేరు రూరల్ మండలం బయప్ప గారి పల్లి సింగిల్ విండో కార్యవర్గ సభ్యులు గురువారం సన్మానించారు. బయప్పగారి పల్లి సింగిల్ విండో చైర్మన్‌గా వెంకటముని రెడ్డి, డైరెక్టర్లుగా భాస్కర్, వెంకట్రామయ్యలు నియమితులయ్యారు. దీంతో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, మల్లీశ్వర్ రెడ్డి, వెంకటరత్నం, జగదీష్ నాయుడు, సెల్వరాజ్, స్వతంత్ర బాబు, కవీంద్ర నాయుడు, అమర్నాథరెడ్డి, నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

కాలువ పూడికతీత పనులు ప్రారంభం

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని ఆవుల కుప్పం చెరువు ఆయకట్టు కాలువ పూడిక తీత పనులు టిడిపి నేతలు గురువారం భూమి పూజ చేసి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ ద్వారా ఆరు లక్షల 20 వేల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కామరాజు నాయక్, పద్మనాభ రెడ్డి, బాలరాజు, సుబ్రి, మురళి, నవీన్, వెంకటేష్, నాగరాజు, మురళీమోహన్ ,బాలాజీ, శ్రీరాములు పాల్గొన్నారు.

కూరపాటి సుధాకర్ చౌదరి నివాసంలో ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-చిత్తూరు (యాదమరి): నరసరావు పేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు మామ కూరపాటి సుధాకర్‌రావు నివాసంలో ఎమ్మెల్యేలు ఆత్మీయంగా పలకరించుకు న్నారు. గురువారం ఉదయం తిరుపతి లోని కూరపాటి సుధాకర్ చౌదరి నివాసానికి పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్, పెద్దకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చౌదరి హాజరై వారి ఆతిథ్యం స్వీకరించారు. ఆయన కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యేలు అల్పాహారం తీసుకున్నారు. అనంతరం నేతలు సుదీర్ఘంగా పరస్పర అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్‌నాయుడు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సోమల: ఇటీవల ఏనుగల దాడిలో మృతి చెందిన సోమల మండలం ఆవుల పల్లి పంచాయతీ దిగువ కొత్తూరు గ్రామానికి చెందిన రైతు రామకృష్ణరాజు కుటుంబానికి సోమల మండల జనసేన అధ్యక్షులు నాగ భూషణం, ఇతర నాయకులు, కార్యకర్తలు 40 వేల రూపాయల ఆర్థికసాయం అందించారు. గురువారం వారు రామకృష్ణ రాజు కుటుంబాన్ని పరామర్శించి జనసేన తరఫున మృతుడి భార్యకు ఆర్థికసాయం అందించారు. మండలంలో చాలా ఏళ్లుగా ఏనుగుల సమస్య ఉందని ఇటీవల ఏనుగుల దాడిలో రైతు మృతి చెందడం బాధాకరమని ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి ఏనుగుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రామకృష్ణ రాజు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించే విధంగా ఉప ముఖ్యమంత్రి ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS OF TIRUPATI

ARC.No. 17/2025

M/s Margadarsi Chit Fund Pvt.Ltd., Tirupati
Rep.by its Manager/Foreman ...Disputant

V/s

Mr.K.Murali & Others ...Opponents

Notice to Opponents 3, 6 & 7

Oppo.No.3: Mr.Pokuru Bhaskar Niadu, S/o P.Sankara Naidu, Working as Junior Engineer, O/o DY.E.E. SPDC of AP Ltd., Palamaner, Chittoor District. (Residing at D.No.11-345/1, R.K.Street, Palamaner Town)

Oppo. No.6: Mr.Maddini Suresh Babu, S/o M.Narasimhulu Naidu, D.No.22-550/24, Near Vinayaka Temple, C.K.Palli, Kattamanchi, Chittoor Town (Business address: Granite Rough Blocks Transport Operator, Chittoor Town)

Oppo. No.7: Mrs.Maddini Revathi, W/o M.Suresh Babu, D.No.22-550/24, Near Vinayaka Temple, C.K.Palli, Kattamanchi, Chittoor Town. (Business Address: Transport Operator, (Granite Rough Blocks Supply) at Chittoor Town)

Please take notice that the above Dispute is posted to 30-08-2025 for your appearance before the above said Honourable District Registrar/ Arbitrator Office, Tirupati at 10:30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence as exparte.

Hearing Date: 30-08-2025

K.RAMESH BABU

Advocate, Tirupati Cell No. 9440095932

మహారాజశ్రీ గూడూరు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. No. 502 / 2024

O.S. No. 4 / 2020

వాకాటి చంద్రశేఖర్ రెడ్డి ...పిటీషనరు/వాది

Vs

వాకాటి శ్రీధర్ రెడ్డి మరియు వగైరాలు
...రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

To
Respondent No.3
Shaik Mamola Kirmani, W/o Kirmani Hussian, D.No. 26-3-1761, 7th Street, Chandramouli Nagar, Vedayapalem, Nellore City - 524004
Respondent No.4
Namburu Mallikarjun, S/o Venkataiah, Vedicherla (V) & Post, Gudur Mandal, Tirupati Dist.

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా పై నెంబరు కేసు నందు గౌరవనీయులైన 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వారు మీకు నోటీసును తేది.13-08-2025న వాయిదా వేసియున్నది. కావున ఎట్టి అభ్యంతరములు ఉన్నయెడలపై తెలిపిన కోర్టు నందు తేది.13-08-2025 ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని వకీలు ద్వారా గాని, హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల ఎటువంటి అభ్యంతరము లేనట్లుగా భావించి మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు

వి. శంకర నారాయణ, బి.కాం, ఎల్.ఎల్.బి,

ఎస్.కె. నాగూరు, ఎల్.ఎల్.బి,

పిటిషనరు న్యాయవాదులు, గూడూరు.



ఉద్యోగ విరమణ పొందిన సదాశివయ్యను సన్మానిస్తున్న వివిధ పార్టీల నాయకులు

సదాశివయ్యకు పలువురి శుభాకాంక్షలు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ గురువారం ఉద్యోగ విరమణ చేసిన సదాశివయ్యకు వైసీపీ, టీడీపీ మండల నాయకులు, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ శుభాకాంక్షలు తెలిపారు. నాలుగు రోడ్ల సమీపంలోని కన్వెన్షన్ హాలులో పంచాయతీ కార్యదర్శి సదాశివయ్య ఉద్యోగ విరమణ సన్మానసభ ఏర్పాటు చేశారు. మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, స్థానిక సర్పంచ్ కొమ్ము వెంకటేష్, మహేష్, చప్పిడిపల్లి సర్పంచ్ విజయ, ఎంపీటీసీ సుజాత మోహన్, టిడిపి మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం శెట్టి సదాశివ దంపతులకు కండువా కప్పి పూలమాలవేసి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీల సభ్యులు, మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖులు విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా మూడు పార్టీల సభ్యులు పాల్గొన్నారు.

హెచ్ఎంకు సన్మానం

సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ గురువారం ఉద్యోగ విరమణ పొందిన ఎన్ వెంకట రమణారెడ్డి దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, సి ఆర్ సి పరిధిలోని ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు ఘనంగా సన్మానించారు. ఆయన పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో మెరుగైన ఫలితాలు తీసుకొచ్చిన విధానాన్ని ప్రశంసించారు.

పుస్తకాలు పంపిణీ



ఉచిత పుస్తకాలు అందిస్తున్న ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్యామలాదేవి

ప్రజాశక్తి -యాదమరి: యాదమరి మండలం దాసరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. గురువారం దాసరపల్లిలో స్పందన ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్యామలా దేవి 45 మంది విద్యార్థులకు రూ 7,500 విలువ చేసే నోటు పుస్తకాలు, రైటింగ్ ప్యాడ్లు, పెన్సిల్ బాక్సులు, పెన్స్, స్కేల్స్ ,స్కెచ్ పెన్లు, గణిత బోధిని పుస్తకాలు, రబ్బర్లు , షాపనర్లు, కాపీ రైటింగ్ పుస్తకాలు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే జీవితంలో ఉన్న శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి హేమగిరి నాయుడు (చిట్టన్న), రాష్ట్ర యువత నాయకులు అమర్నాథ్ నాయుడు , దాసరా పల్లి గ్రామ సర్పంచ్ సుబ్రహ్మణ్యం , విశ్రాంత అధ్యాపకులు హరినాథ నాయుడు మండల ఎంఈఓ టి రుక్మిణి ఎంఈఓ 2 ప్రసాద్, స్పందన ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్యామలా దేవి కుమారుడు జ్ఞాన ప్రసాద్ , కుమార్తె ఉదయశ్రీ, ఎంపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా , ఉపాధ్యాయులు భాస్కర్, సురేష్, మోబినా పాల్గొన్నారు.

వ్యాధుల నిర్ధారణ చేయాలి: డిసిహెచ్ఎస్

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వ్యాధుల నిర్ధారణ తప్పనిసరిగా చేయాలని డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి దేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బంగారుపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గుండె, శ్వాస కోస జబ్బులు డయాబెటిక్ వ్యాధులను గుర్తించేందుకు ఎన్సిడి మూడును ఉపయోగిస్తున్నామని అధునాతన పద్ధతి కోసం ఎన్సిడి నాలుగును అవలంబించబోతున్నామని దీనివల్ల వ్యాధిగ్రస్తులను త్వరతగితిగా గుర్తించేందుకు ఉపయోగపడుతుందన్నారు అనంతరం ఆసుపత్రిలో అందుతున్న వైద్యం గురించి పరిశీలించారు ఈ కార్యక్రమంలో ఐసిఎంఆర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేష్ డాక్టర్లు శాలిని, విజయ్ కుమారి ,స్వరూప నాయక్ , చంద్రమోహన్, జస్వంత్ రాయల్ సిబ్బంది సుమతి బాయ్, రోహిణి పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన తహశీల్దారు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని గంగవరం తహశీల్దారు పి రేఖా గురువారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎస్ఆర్ పురం మండలం నుంచి గంగవరం మండలానికి విచ్చేసిన ఆమె విధుల్లో చేరిన అనంతరం మొదటిసారి స్థానిక ఎమ్మెల్యేను కలిశారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, గిరిధర్ గోపాల్ వున్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి : మండలంలోని లక్కనపల్లి పంచాయతీ పరిధిలోని జెడ్పి హైస్కూలులో విద్యార్థిని విద్యార్థులకు తీర్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ కుమార్ ఆదేశాల మేరకు వైద్య బృందం విద్యార్థిని విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్హెచ్పి సావిత్రి, హెచ్ఎం కవిత, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - రేణిగుంట: మండలంలోని వెదల్ల చెరువు సమీప చెరువులో గురువారం అక్రమంగా మట్టి తవ్వకం జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు , రేణిగుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో అక్రమ మట్టి తవ్వకానికి ఉపయో గించిన రెండు జెసిబీలు, ఒక ట్రాక్టర్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వాహనాలను రేణిగుంట తహశీల్దారుకి అప్పగించారు.

శేష జీవితం ఆనందంగా గడపాలి: కలెక్టర్



ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : శేష జీవితం మంచి ఆరోగ్యంతో ఆనందంగా గడపాలని, మీ సేవలు చిరస్మరణీయమని ముఖ్య ప్రణాళిక శాఖలో 37 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న బి.సాంబశివా రెడ్డి, సహాయ సంచాలకులను కలెక్టర్ సుమిత్ కుమార్ ఘనంగా సన్మానించారు. గురువారం మధ్యాహ్నం డిఆర్డిఎ సమావేశ మందిరంలో సహాయ సంచాలకులు బి. సాంబశివారెడ్డి వారి సతీమణిని కలెక్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 37 సంవత్సరాల పాటు అంకితభావంతో అందించిన సేవలను కలెక్టర్, ముఖ్య ప్రణాళిక శాఖ ఎప్పటికీ గుర్తుంచు కుంటుందని పేర్కొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న ఎస్పి మణికంఠచందోలు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: శేష జీవితాన్ని మంచి ఆరోగ్యం ఆనందంతో గడపాలని ఎస్పీ మణికంఠ చందోలు సూచించారు. గురువారం ఉద్యోగ విరమణ పొందిన ఆర్ఎస్ఐ టి.సి బాబుని అతిథి గృహంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ దాదాపు 41 సంవత్సరాల పాటు అంకిత భావంతో అందించిన సేవలను పోలీసు శాఖ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. పోలీసు డిపార్టుమెంటులో పనిచేయడం సవాలుతో కూడుకుందని కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. విధుల్లో చేరిన నాటి కాలంలో అప్పటి పరిస్థితులను తట్టుకుని కుటుంబానికి దూరంగా ఉంటూ విధులు నిర్వర్తించడం మామూలు విషయం కాదన్నారు. ఉద్యోగ విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.

పౌరహక్కులపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని కోగిలేరు గ్రామ పంచాయతీలోని యానాది కాలనీలో మండల స్థాయి అధికారులు, స్థానిక సర్పంచ్ పులగంటి రమేష్ బాబు ఆధ్వర్యంలో పౌర హక్కులపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి తహశీల్దార్ రమేష్ మాటా డుతూ ప్రభుత్వ చట్టాలు,హక్కులపై అవగాహన కల్పించారు. శాఖల వారి అధికారులు యానాది వాసులకు ప్రభుత్వం కల్పిస్తున్న హక్కులపై అవగాహన కల్పించారు. ఏవైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని సూచించడంతో తమ ఇళ్లపై చింతకొమ్మలు తీసివేయాలని యానాది కాలనీవాసులు రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై స్పందించిన ఇన్ఛార్జి తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ రెండ్రోజుల్లో చింత కొమ్మలు తొలగించే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, ఇన్చార్జి ఎంపీడీవో శారదాదేవి,ఎంఈఓ గోపాల్ రెడ్డి, ఏపీఎం నీరజ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ కల్పన, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, వీఆర్వో శివ, సీసీ కొండారెడ్డి, బాలునాయక్, పవన్, నాయకులు నాగేశ్వరరావు, రామచంద్ర, మంజు, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు మంజునాథ్, తిప్పన్న పాల్గొన్నారు.

ఎస్టిలను భయబ్రాంతులను గురి చేస్తున్నారు..

- రెవెన్యూ అధికారులపై మండల ఎస్సి, ఎస్టి విజిలెన్స్ కమిటీ ఆగ్రహం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఎస్టిలను రెవెన్యూ అధికారులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని మండల ఎస్సి, ఎస్టి విజిలెన్స్ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని రాజు పల్లి పంచాయతీ రాజు పల్లి గ్రామంలో నివసిస్తున్న ఎరుకల, యానాది కులానికి చెందిన బి మంగమ్మకు సుమారు 40 సంవత్సరాల నుంచి కరసనపల్లి రెవెన్యూ లో 409/3ఎకరా తొమ్మిది సెంట్లు ఆమె అనుభవంలో ఉందన్నారు. అయితే మండల ఆర్ఐ కరసనపల్లి విఆర్ఓ ఆ భూమి వద్దకు వెళ్లి ఎస్టీలకు తెలియకుండా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఈ భూమి బీసీలకు చెందిన రవి, నరేంద్ర అనే వ్యక్తులదని వారికి సర్వే చేసి ఇవ్వాలని ఈడీ లెటర్ ఇచ్చారని, ఎస్టీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఆ తర్వాత మీకు వారం టైం ఇస్తున్నామని, మీరు ఎక్కడకైనా వెళ్లి మీదని నిరూపించుకోండి..' అని హెచ్చరించారని ఇన్చార్జి తహశీల్దారుకు మండల మాల మహానాడు అధ్యక్షుడు మంజునాథ్ తెలిపారు. ఎస్టీలు భయానికి గురై పెద్దపంజాణి ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్స్ దగ్గరకు వచ్చి వారికి జరిగిన అన్యాయాన్ని తెలపడంతో ఇన్చార్జి తహశీల్దార్ రమేష్ కు కమిటీ మెంబర్స్ వినతి పత్రం ఇచ్చామని వారు తెలిపారు. తహశీల్దారు స్పందిస్తూ రెండు రోజుల్లో 'మీకు అన్యాయం జరగకుండా చూస్తాం..'అని హామీ ఇచ్చారని,రెండు రోజుల తర్వాత బాధితునికి న్యాయం జరగకుంటే రాష్ట్ర కమిటీ, మండల కమిటీ, జిల్లా కమిటీ గ్రామస్తులు కలిసి తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిటీ మెంబర్స్ మంజునాథ్, రామచంద్ర, తిప్పయ్య, గంగులప్పా, శివయ్య, వెంకటేష్, జయరాం, నాగరాజ, మంగమ్మ, గ్రామస్తులు నారాయణప్ప, గోపి పాల్గొన్నారు.

వందశాతం పూర్తి చేయాలి: ఎంపీడీవో

ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఆధార్ కార్డు నమోదు వందశాతం పూర్తి చేయాలని ఎంపిడివో పురుషోత్తం అధికారు లను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పురుషోత్తం అధ్యక్షతన, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆధ్వర్యంలో 0 నుండి 6 సంవత్సరాల ఆధార్ నమోదు తప్పని సరి అన్నారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలకి సమావేశం నిర్వహిస్తా మన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం మాట్లాడుతూ ఆరు ఏళ్లు లోపు పిల్లలందరికీ జనన సర్టిఫికెట్లతో ఆధార్ నమోదు కేంద్రాలలో ఆధార్కార్డ్ నమోదు చేసుకునే లాగా తల్లిదండ్రులను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శకుంతల, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ గాయత్రి, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురం

గ్రంథాలయ అధికారిగా గురుమూర్తి

ప్రజాశక్తి -ఎస్ఆర్ పురం : ఎస్ఆర్పురం గ్రంథాలయ అధికారిగా గురుమూర్తి గురువారం అధికార బాధ్యతలు చేపట్టారు. మునిరాజ ఉద్యోగ విరమణ చెందడంతో దగ్గరలో పనిచేస్తున్న గురుమూర్తి ఇన్ఛార్జిగా బాధ్యత స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరి, నింద్ర గ్రంథాలయాలతో పాటు ఎస్ఆర్ పురం గ్రంథాలయంలో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు.

సురేఖకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి 29 వరకూ హైదరాబాద్లో నిర్వహించిన 'సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ అండ్ ట్రైనింగ్'లో చూపిన ప్రతిభకు పుదుపేట జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయిని సురేఖ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహ అధ్యాపకులు గురువారం ఆమెను అభినందించారు. ప్రాజెక్టు డిప్యూటీ డైరెక్టర్ రాహుల్కుమార్ ప్రశంసాపత్రంతో పాటు పాఠశాల విద్యాకిట్ను కూడా అందించారన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

కుల వివక్షను ఉపేక్షించం: తహశీల్దారు

ప్రజాశక్తి - యాదమరి: దళిత గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని తహశీల్దారు పార్థసారథి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని ఓటివారి పల్లి గ్రామ పంచాయతీలో పౌర హక్కుల దినోత్సవ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులవివక్షను ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. దళితుల హక్కులను పరిరక్షించేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామంలో ఎస్టి, ఎస్సీలు ఎదుర్కొంటున్న శ్మశాన వాటిక సమస్యలు దారి సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పేదలకు పక్కా గృహాలు, ఆన్లైనులో తాము ఎదుర్కొంటున్న భూ రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించారు. వినతులు స్వీకరించిన అధికారులు వాటిని వారంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎస్టీ, ఎస్సీ గ్రామాలకు సంబంధించిన శ్మశాన వాటికలను ఎంపీడీవో వేణు తో కలిసి పరిశీలించారు. ఎస్టీ కాలనీలో నూతన ఇళు మంజూరు చేయాలని ఎంపీడీవో వేణుని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తిపాటి భగవతి, మండల ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మురుగేష్, హెన్రీ థామస్, నాగరాజు, రమణ, కుమార్, గిరిబాబు, చిట్టిబాబు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు ఏకరువు



ప్రజాశక్తి -సోమల: సోమల మండలం పేటూరు పంచాయతీ యానాది కాలనీలో తహశీల్దారు మధుసూదన్, ఎంపీడీవో నారాయణ, ఐసిడిఎస్ సూపరువైజరు హరిత, వైద్య శాఖ ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి పౌర హక్కుల దినోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సమస్యలు ఏకరువు పెట్టారు. మండల స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని ఆదేశాలు వున్నా నాలుగు శాఖల అధికారులు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. గ్రామంలోని 12 కుటుంబాల వారు తమ గ్రామంలో తాగునీటి సౌకర్యం లేదని, ఇంటి పట్టాలు లేవని, గ్రామంలో ఎవరికి ఆధార్ కార్డులు లేవని, ఇప్పటివరకు రేషన్ కార్డులు కూడా తమకు లేవని తెలిపారు. స్పందించిన ఎంపీడీవో మాట్లాడుతూ యానాది కాలనీలో 12 కుటుంబాల వారు దూర దూరంగా కాపురం ఉండడం కారణంగా తాగునీటి వసతి ఏర్పాటు చేయడం కష్టమవుతుందని రెవెన్యూ శాఖ ద్వారా అందరికీ ఒకే చోట ఇంటి పట్టాలు ఇప్పించి కాలనీకి అవసరమైన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని కాలనీ అభివృద్ధికి కాలనీవాసులు సహ కరించాలని కోరారు. తహశీల్దారు మధుసూదన్ మాట్లాడుతూ ఇంటి పట్టాలు రేషన్ కార్డులు ఇచ్చేందుకు తమ వంతు ప్రయత్నం తాము చేస్తామని వీఆర్వో ఇతర శాఖల అధికారులతో గ్రామస్తులు సహకరించాలని కోరారు. వైద్య శాఖ అధికారులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దోమలు , ఈగలు ప్రబలి రోగాలు వచ్చే అవకాశం ఉందని జ్వరం, జలుబు, దగ్గు ఇతర సమస్యలు వచ్చిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని అవసరమైతే గ్రామానికి వచ్చి వైద్య శిబిరం కూడా పెట్టి అందరికీ పరీక్షలు నిర్వహిస్తామని మాత్రలు మందులు పంపిణీ చేస్తామని తెలిపారు. 10 శాఖలకు సంబంధించిన అధికారులు ఎవరూ యానాది కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవానికి హాజరు కాకపోవడం గమనార్హం.

నిత్యవసరాల పంపిణీ మూడు రోజులే..!

■ ఎక్కడా అమలు కాని 15 రోజుల నిబంధన ■ పౌరసరఫరాల శాఖ కళ్ళకు గంతలు ■ ప్రజల ఇబ్బంది పట్టించుకోని జిల్లా యంత్రాంగం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రేషన్ షాపుల్లో 15 రోజులు పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. కొన్ని రేషన్ షాపుల్లో పర్యటించి తనిఖీలు కూడా చేశారు. తిరుపతి జిల్లాలో మాత్రం ఎక్కడా 15 రోజులు రేషన్ సరుకులు ఇవ్వడం లేదు. కేవలం రెండు నుంచి నాలుగు రోజుల్లో రేషన్ సరుకులు పంపిణీ చేసి డీలర్లు చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై పౌరసరఫరాల శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రజల బాధలు మనకెందుకులే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కూడా 15 రోజులు రేషన్ సరుకులు ఎందుకు ఇవ్వడం లేదని డీలర్లపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు ఇవ్వాలని పదేపదే సమీక్ష సమావేశాలు పెట్టి చెబుతున్నప్పటికీ డీలర్లు మాత్రం అధికారులు ఎవరు తమరు ఏమి చేయలేరని ధీమాతో వ్యవహరిస్తున్నారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో కొర్లగుంట మారుతి నగర్‌లో ఉండే ఓ రేషన్ షాప్ కేవలం రెండు రోజులు మాత్రమే నిత్యవసర సరుకులు పంపిణీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అది కూడా కేవలం బియ్యం చక్కెర మాత్రమే ఇస్తున్నారు. కందిపప్పు జాడ కూడా కనపడడం లేదు. ఒకవేళ కందిపప్పు ఇచ్చినా, ఒకటో తేదీ మాత్రమే కొందరికి ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వడం లేదు. ఎస్కే ఫాస్ట్ ఫుడ్ సమీపంలో రేషన్ షాప్ కేవలం మూడు రోజులు మాత్రమే సరుకులు ఇచ్చి మిగిలిన రోజులు సరుకులు అయిపోయావని చెప్పి పంపిస్తున్నారు. రైల్వే కాలనీలో రేషన్ షాప్ రెండో తేదీ నుంచి ఐదో తేదీ వరకు సరుకులు పంపిణీ చేసి షాపు మూసి వేస్తున్నారు. జీవకోన పరిధిలో రేషన్ షాపు కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి మూడు రోజుల్లోనే షాపు మూసి వేస్తున్నారు. తాతయ్యగుంట గంగమ్మ గుడి సమీపంలో ఉండే రేషన్ షాప్ కూడా రెండు రోజులు మాత్రమే ఇస్తున్నారు. రేణిగుంట, పాంచాలి నగర్‌లో ఓ రేషన్ షాప్ ఎప్పుడు తెరుస్తారో తెలియదు, ఎప్పుడు సరుకులు ఇస్తారో తెలియని పరిస్థితి. అక్కడ కూడా రెండు రోజులకు ఒకసారి సరుకులు ఇస్తున్నారు. ఇలా చెప్పుకొని పోతుంటే ఏ ఒక్క షాపు కూడా తిరుపతిలో 15 రోజులు ఇచ్చే అవకాశాలు కనబడడం లేదు. కార్డుదారుల బాధలు వర్ణతీతంగా మారింది. ముఖ్యంగా తిరుపతి జిల్లాలో సుమారు బియ్యం కార్డుదారులు 5.26 లక్షలు మంది ఉన్నారు. చౌక



జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తున్న సిపిఎం నాయకులు

దుకాణాలు 1,457 ఉన్నాయి. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో 101 రేషన్ షాపులు ఉన్నాయి.

కొత్తగా రేషన్ కార్డుల కోసం తిరుపతి జిల్లాలో 25వేల మంది పైగా దరఖాస్తు

తిరుపతిలో కనీసం వారం రోజులు కూడా రేషన్ సరుకులు ఇచ్చే పరిస్థితి కనపడలేదు. ఈ విషయం డీలర్లను అడిగితే తిరుపతిలో స్థానికులు తక్కువ మంది ఉన్నారని బయట నుంచి ప్రాంతాల్లో వచ్చి ఇక్కడ సెటిల్ అయిన వారు ఎక్కువ ఉన్నారని వారందరూ వచ్చి ఇక్కడ సరుకులు తీసుకోవడం వల్ల తమకు రేషన్ కార్డులు ఎంత కోటా ఉందో అంతవరకే సరుకులు ఇచ్చేస్తున్నామని వారు చెబుతున్నారు. దీంతో చాలా మంది కార్డుదారులు రేషన్ దుకాణాల వద్ద ఉదయం ఐదు గంటల నుంచి ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. తిరుపతి జిల్లాలో ఉన్న సివిల్ సప్లై అధికారులు, రేషన్ షాపులకు వచ్చి తనిఖీలు చేసిన సందర్భాలు లేవు. వారిపై చర్యలు కూడా నామ మాత్రమే. ఇది మామూళ్ల మాయ అని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

కొత్త షాపులు రాకుండా అడ్డుకుంటున్న డీలర్లు..

తిరుపతి జిల్లాలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ షాపులను మంజూరు చేసింది. అయితే పాత డీలర్లు కొత్త షాపులు ఏర్పాటును అడ్డుకోవడం జరిగింది. కొత్త షాపులు మంజూరయితే తమ దగ్గర ఉన్న కార్డుల సంఖ్య తగ్గిపోతుందని, దానివల్ల తమ నష్టపోతామని కోర్టును ఆశ్రయించారు. తిరుపతి కార్పొరేషన్ పరిధిలో 22 కొత్త షాపులు మంజూర య్యాయి. కొత్తవారు కొత్త రేషన్ షాపులు తీసుకోకుండా ఉండేందుకు పాత డీలర్లు కోర్టును ఆశ్రయించడంతో అవి పెండింగ్‌లో ఉన్నాయి. అలాగే తిరుపతి జిల్లాలో సుమారు 50 రేషన్ షాపులు మంజూరయితే అవి కోర్టులో ఉండడంతో రేషన్ బాధలు తప్పడం లేదు.

15 రోజులు రేషన్ పంపిణీ చేయాలి : సిపిఎం

తిరుపతి జిల్లాలో 15 రోజులు పాటు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పౌర సరఫరా శాఖ అధికారికి వినతి పత్రం ఇవ్వడానికి వస్తే వారు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో డిఆర్‌ఓకి వినతి పత్రం ఇచ్చారు. స్పందించిన డిఆర్‌ఓ సివిల్ సప్లై జిల్లా అధికారిని పిలిపించి చర్చించారు వెంటనే మండల స్థాయి వరకు ఆదేశాలు ఇచ్చి రేషన్ షాపుల్లో 15వ తేదీ వరకు రేషన్ ఇచ్చేటట్టుగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి మండలంలోని తనిఖీ కార్యక్రమం నిర్వహించాలని ఇప్పటికే ఆన్లైన్ ద్వారా వచ్చిన సమాచారం మేరకు అదనపు రేషన్ షార్టేజ్ ఉన్న షాపులకు మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి సుబ్రమణ్యం నాయకులు వి.హేమలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో ఎక్కడా 15 రోజులు పాటు సరుకులు ఇవ్వడం లేదని దానివల్ల పేద మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు గురవుతున్నారని జిల్లా కలెక్టర్, జేసీలు స్పందించి 15 రోజులు పాటు రేషన్ సరుకులు ఇచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పి.హేమలత, టి సుబ్రమణ్యంలు పాల్గొన్నారు.

ప్రతి కార్డుకు బియ్యం ఇస్తున్నాం : జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు

ప్రతి బియ్యం కార్డుకి సరుకులు ఇస్తున్నామని, అలాగే వలస కార్మికులు కూడా రేషన్ ఇస్తున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు తెలిపారు. 15 రోజుల పాటు రేషన్ సరుకులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. అయితే ఒక రేషన్ దుకాణంలో 500 కార్డు ఉంటే వారందరికీ రెండు రోజుల్లోనే డీలర్లు సరుకులు ఇస్తున్నారని. 15 రోజులు పాటు సరుకులు ఇవ్వాలంటే ఎలా అని ప్రశ్నించారు. తిరుపతి జిల్లాలో 89 శాతం ప్రతినెల కార్డు దారులకు సరుకులు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. 11 శాతం మాత్రం వలస కార్మికులకు కూడా ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంతకాలు తీసుకుని మిగిలిన 11 శాతం మందికి ప్రత్యేకంగా రేషన్ దుకాణాల్లో సరుకులు ఇస్తున్నామన్నారు. తమకు సిబ్బంది తక్కువ ఉండటం వల్ల తనిఖీలు ఎక్కువ చేయలేకపోతున్నల్లు వివరించారు.

23 కోట్ల పెట్టుబడిదారుల మైలురాయిని అధిగమించిన ఎన్ఎస్ఈ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ ఈ) జూలై 2025లో మరో కీలక మైలురాయిని అధిగమించిందని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక ట్రేడింగ్ ఖాతాల సంఖ్య 23 కోట్లు (230 మిలియన్లు) దాటిందని ఆ సంస్థ చీఫ్ బిజినెస్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీరామ్ కృష్ణన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్ ఎస్ ఈ ఏప్రిల్ 2025లో 22 కోట్ల మార్కును దాటిన, కేవలం మూడు నెలల్లోనే సాధించిన పురోగతి. అదే సమయంలో, ప్రత్యేక రిజిస్టర్డ్ పెట్టుబడిదారుల సంఖ్య 11.8 కోట్లు (జూలై 28,2025 నాటికి) గా ఉందన్నారు. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ తాజా గణాంకాల ప్రకారం, ఒకే పెట్టుబడిదారుడు బహుళ బ్రోకర్ల వద్ద ఖాతాలను కలిగి ఉండగలుగుతున్న నేపథ్యంలో, దేశవ్యాప్తంగా బహుళ క్లయింట్ కోడ్లు నమోదయ్యాయి. ప్రాంతీయ పంపిణీ పరంగా, మహారాష్ట్ర దాదాపు 4 కోట్ల ట్రేడింగ్ ఖాతాలతో (17% వాటా) అగ్రస్థానంలో నిలిచింది. దీని తరువాత ఉత్తర ప్రదేశ్ 2.5 కోట్లు (11% వాటా), గుజరాత్ 2 కోట్లకు పైగా (9% వాటా), పశ్చిమ బెంగాల్ మరియు రాజస్థాన్ ఒక్కొక్కటి 1.3 కోట్లకు పైగా (6% వాటా) ఉన్నాయి. సమిష్టంగా చూస్తే, ఈ ఐదు రాష్ట్రాలు దేశంలోని మొత్తం ట్రేడింగ్ ఖాతాల్లో సుమారు సగం వాటాను కలిగి ఉన్నాయి. మొదటి పది రాష్ట్రాలు కలిపి మొత్తం ఖాతాల్లో 75% వరకు వాటాను కలిగినట్లు వెల్లడించారు. భారత మూలధన మార్కెట్ల పట్ల పెట్టుబడిదారుల బలమైన నమ్మకాన్ని, ప్రపంచ ఆర్థిక అనిశ్చితి మధ్య స్థిరమైన పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను, డిజిటలైజేషన్, మొబైల్-ఆధారిత ట్రేడింగ్ ప్లాట్‌ఫారాల అధిక స్వీకరణ ద్వారా శక్తిని పొందింది. ప్రత్యేకంగా చిన్న పట్టణాలు, పాక్షిక నగర కేంద్రీకృత ప్రాంతాల్లో పెట్టుబడి ప్రవేశాన్ని సులభతరం చేయడంలో ఈ పరిణామాలు కీలకంగా మారాయి అన్నారు. వీటితో పాటు, ఇది లక్ష్యిత విధానాలు సంస్థాగత ప్రయత్నాల ప్రభావాన్ని కూడా స్పష్టంగా చూపిస్తుందని అందుకే ఈ రికార్డు సాధ్యమైందని తెలిపారు.

ఫ్యాప్టో ధర్నా విజయవంతం చేయండి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రాష్ట్ర ఫ్యాప్టో (ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) పిలుపు మేరకు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారానికి శనివారం జరిగే ధర్నా సన్నాహ సమావేశం గురువారం వర్చువల్‌గా ఫ్యాప్టో చైర్మన్ ఎస్.సురేష్ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 12వ వేతన సవరణ సంఘం నియమించాలి, వెంటనే 30 శాతంమధ్యంతర భృతి ప్రకటించాలి, డిఏ బకాయిలు విడుదల చేయాలి, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి తదితర 18 డిమాండ్లు నెరవేర్చాలని రెండో తేదీన తిరుపతి ఆర్డీవో కార్యాలయం, అన్నమయ్య సర్కిల్ దగ్గర జరిగే ధర్నాని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సెక్రటరీ జనరల్ వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు ముత్యాల రెడ్డి, వేణుగోపాల్, బాలసుబ్రమణ్యం, జగన్నాథం, లక్ష్మయ్య, మల్లికార్జున, రామచంద్రయ్య, మురళి పాల్గొన్నారు.

పేదలను బంగారు కుటుంబాలు చేస్తాం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న నేతని, ఆయన ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 విధానంతో నిరుపేద కుటుంబాలన్నీ బంగారు కుటుంబాలుగా మారనున్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. స్థానిక పంచాయతీ రాజ్ అతిథి గృహంలో ఎమ్మెల్యే బొజ్జల గురువారం మార్గదర్శకులతో సమావేశమయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 11,868 నిరుపేద కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 38 పరిశ్రమల నుంచి 796 మంది మార్గదర్శకులు, 2367 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. వీరు ఆ కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలబడతారన్నారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానతలు తొలగాలంటే పేదరికం నిర్మూలన ఒక్కటే మార్గమన్నారు. ఆ దిశగా చంద్రబాబు తీసుకొచ్చిన బృహత్తర కార్యక్రమమే పీ-4 అని వివరించారు. తక్కిన నిరుపద కుటుంబాలను సైతం బంగారు కుటుంబాలుగా మార్చేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, ఏపీఐఐసీ జెడ్ఎం తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితం ఆనందంగా గడపండి



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని ఎంతోకాలం సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన వారందరూ తమ శేష జీవితం ఆనందంగా గడపాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన అసిస్టెంట్ ఎగ్జామినర్ రంగయ్య, ఏసిపి బాలాజి లను గురువారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగులకు సర్వసాధారణమన్నారు. తను ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఇప్పటి వరకు ఎంతో మంది ప్రజలకు సేవలు అందించి ఉంటారని అన్నారు. ఉద్యోగంలో ఎన్నో ఒత్తిడులు ఎదుర్కొని పనిచేసిన వారు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని అన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొని సమర్థవంతంగా పనిచేసిన మీరు శేష జీవితం ఆనందంగా గడపాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎగ్జామినర్ రామచంద్రా రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, మేనేజర్ హసీమ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యా విధానంలో మార్పుకు శ్రీకారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):నూతన విద్యా విధానంలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా విద్యార్థుల పరీక్షలకు సంబంధించి అసెస్మెంట్ పుస్తకాన్ని 6వ తరగతి నుండి పదో తరగతి విద్యార్థులకు అందించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్ తెలిపారు. గతంలో విద్యార్థులకు నిర్వహించే పరీక్షలకు ప్రశ్నపత్రంతో పాటుగా జవాబు పత్రాన్ని అందించే వారమని, ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఆలోచన చేశారని అన్నారు. పరీక్ష రాసే విద్యార్థికి అసెస్మెంట్ పుస్తకాన్ని ఇస్తామని, ఇందులోనే ఆ విద్యార్థి ప్రశ్నపత్రంకు సంబంధించిన జవాబులను అన్ని పరీక్షలకు సంబంధించి రాయాల్సి ఉంటుందన్నారు. ఈ అసెస్మెంట్ బుక్ పరీక్ష పూర్తవుగానే ఉపాధ్యాయులు భద్రపరుస్తారన్నారు. ఈ అసెస్మెంట్ బుక్‌లో ఓఎంఆర్ షీట్ ఉంటుందని విద్యార్థి పరీక్షకు సంబంధించి ఎన్ని మార్కులు వచ్చాయో అందులో నమోదు చేసి ఆన్లైన్ చేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. దీనివలన విద్యార్థి విద్యా సంవత్సరంలో ఆయా పరీక్షలకు సంబంధించి ఏఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు సాధించాడు, అతని పర్ఫార్మెన్స్ తెలుసుకునే వీలు ఏర్పడుతుందన్నారు.

తుడా చైర్మన్ కి అభినందన



ప్రజాశక్తి -ఏర్పేడు:తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డిని ప్రముఖ జమాలజిస్టు తులసి నెహ్రూ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మీరు తిరుపతి జిల్లాను అభివృద్ధి చేయడంలో విజయవంతం కావాలని కోరుకుంటున్నానని తెలిపారు.

అన్న క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే కఠినచర్యలు

– కమిషనర్ మౌర్య



ప్రజాశక్తి - తిరుపతి టౌన్: అన్న క్యాంటీన్లలో పారిశుద్ధ్యం లోపిస్తే నిర్వాహకులపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరిం చారు. గురువారం ఉదయం నగరంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లను, ఎమ్మార్ పల్లి లోని యాచకుల సహాయక కేంద్రాన్ని అధికారులతో కలసి పరిశీలించారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాల యంలో అన్న క్యాంటీన్ల నిర్వాహకులతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్యాంటీన్లోనికి ఆహార పదార్థాలు తీసుకురాక ముందే శుభ్రం చేయాలన్నారు. మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. నిర్ణీత సమయంలో ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలన్నారు. స్వచ్ఛ మైన తాగునీరు అందించాలని సూచించారు. ప్రతి అన్నా క్యాంటీన్ వద్ద సమయాలను తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. యాచకుల పునరావాస కేంద్రంలో ఉన్న వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సమావేశంలో సూప రింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజి నీర్లు తులసి కుమార్, గోమతి హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యు వఅన్వేష్, డిఈలు, క్యాంటీన్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

పని భారం తగ్గించండి.. పెన్షన్ పంపిణీ చేయలేం



సిపిఎం ఆధ్వర్యంలో అంగన్వాడీల నిరసన

ప్రజాశక్తి - తడ : తడ మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు గురువారం ఎంపిడీవో కార్యాలయంలో పని భారం తగ్గించాలని నిరసనలు తెలిపారు. ఈ నిరసనలో భాగంగా కార్యకర్తలు, అంగన్వాడి సెంటర్ లో గర్భవతులు, బాలింతలు, 7 సంవత్సరాల పిల్లలు, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు ఆహార పదార్థములు పంచడం, ప్రీ స్కూల్ నడపడం, కెవైసీలు, ఫేస్ క్యాప్చర్లు, డిపార్ట్మెంట్ మీటింగ్‌లకు హాజరు కావడం మొదలైన అనేక రకముల పని ఒత్తిడితో సతమతమవుతున్నామని తెలిపారు. పనుల వత్తిడితో ఆరోగ్యం పాడవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనాలు లేవని, ఇప్పుడు అదనంగా పెన్షన్ పంచే విధానం అప్పగించడం భారంగా ఉందన్నారు. జీతాలు పెంచాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు పద్మనాభయ్య, మండల కార్యదర్శి లక్ష్మయ్య, 46 మంది అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్‌లో జిల్లాలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయో వాటిని గుర్తించి కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రాంతాల మార్పు కోసం వచ్చిన 7 నియోజక వర్గాల్లోని 33 పోలింగ్ కేంద్రాలని గుర్తించామన్నారు. పేర్లు మార్పు కొరకు 8 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. అదేవిధంగా 1200 దాటినా పోలింగ్ కేంద్రాలను 162 కేంద్రాలుగా గుర్తించి రెండు పోలింగ్ కేంద్రాలను కలిపి ఒక పోలింగ్ కేంద్రంగా చేయుటకు జిల్లాలో నాలుగు పోలింగ్ కేంద్రాలను గుర్తించారన్నారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలపమన్నారు.

రేణిగుంట గంగ జాతరకు 5న చాటింపు

ప్రజాశక్తి - రేణిగుంట : తిరుపతి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే రేణిగుంట గంగ జాతర 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులు పాటు జరగనుంది. గంగ జాతరకు ఐదవ తేదీ మంగళవారం రాత్రి చాటింపు వేయనున్నారు. గురువారం గంగమ్మ గుడి ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో సభ్యులు జాతర తేదీలను ఖరారు చేశారు. ధర్మకర్త సోలా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ రేణిగుంట గంగ జాతర ఈ ఏడాది అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి సహకారంతో గంగ జాతర విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు సదాశివరెడ్డి, జ్యోతి నారాయణ, లక్ష్మణ్ రెడ్డి, ఉమేష్, రావణ, రేణు, చిన్న బాబు, సురేష్, భాస్కర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సంజన



ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా, బి.యన్ కండ్రిగ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సంజన జులై 25 నుంచి 28 వరకు పంజాబ్, చండీగఢ్‌లో జరిగిన నేషనల్ అసోసియేషన్ కబడ్డీ టోర్నమెంట్‌లో (అండర్ 17 విభాగం) పాల్గొనడం జరిగింది. సంజనను ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మస్తానయ్య, హరిబాబు, మ్యాజిక్ బస్సు రాంబాబు అభినందించారు. పోటీలలో పాల్గొనేందుకు సహకారమందించిన మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో పకడ్బందీగా విద్యాహక్కు చట్టం అమలు చేయాలని ఎంఈఓలు రవీంద్రనాథ్, మునిసుబ్రహ్మణ్యంలు సూచించారు. గురువారం మిర్లకోట వైపి గిరిజన కాలనీలో బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న పిల్లలను, వారి తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలలో చేర్పించారు. ఎంఈఓ మాట్లాడుతూ చట్ట ప్రకారం బడి ఈడు పిల్లలు స్కూలు బయట ఉండకూడదన్నారు. సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, బెల్ట్, నోట్ బుక్స్, డిక్షనరీ, బూట్లు, సాక్సులు అందిస్తున్నట్లు వెల్లడించారు. పిల్లలకు రుచికరమైన పౌష్టికాహారం ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పందుల స్వైర విహారం.. పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, ఆర్టీసీ బస్టాండ్, సచివాలయాల పరిసర ప్రాంతాలలో జన సమూహాలు, నివాస ప్రాంతాల మధ్యలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. జనవాసాలకు 10 కిలోమీటర్ల దూరంలో ఉండవలసిన పందులు ఊరి మధ్యలో సంచరిస్తున్నాయి. ఇది అధికారుల నిర్లక్ష్యమా లేదా పందుల పెంపకందారుల దౌర్జన్యమా అర్థం కావటం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిపై అధికారులు తగు చర్యలు తీసుకొని రోగాలు ప్రబలకుండా ప్రజలను రక్షించాలని కోరుతున్నారు.

వాకాడు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి - వాకాడు: వాకాడు కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా గురువారం ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. త్రిసభ్య కమిటీలో ప్రసాద్ రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి ఇన్చార్జి సీఈఓ, సూపర్వైజర్ బాలకృష్ణయ్యలు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రైతుల అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం

: తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: మానసిక, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతి శ్రీనివాసా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా గత మూడు రోజుల నుంచి రాష్ట్రస్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతి ప్రధానోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం బ్యాడ్మింటన్ సింగిల్, డబుల్,మిక్స్ విన్నర్స్ రన్నర్స్‌కి బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్ ప్లేయర్ కిడంబి నందగోపాల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం, దంపురి భాస్కర్ యాదవ్ క్రీడాకారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఆత్మీయ వీడ్కోలు



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: జూలై నెలలో ఉద్యోగ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక పోలీస్ అతిథి గృహం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఉద్యోగ విరమణ పొందిన వీఆర్ఎస్ఐ నారాయణప్ప, ఎయిర్పోర్ట్ ఏఎస్ఐ మునిరత్నం, వెస్ట్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ సురేష్ బాబు, తొట్టంబేడు పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కేఎస్ఆర్ కృష్ణ జూలైలో పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వీరు దాదాపు 41 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు పోలీస్ శాఖకు అందించారని, మీ సతీమణులు సహకారం బాగా ఉండటం వల్ల మీ విధులు సమర్థవంతంగా నిర్వర్తించి, పోలీస్ శాఖకు, మీ కుటుంబానికి మంచి పేరు తీసుకొచ్చారని అభినందించారు. ఇన్ని రోజులు పోలీస్ శాఖ పట్ల వారు అందించిన అంకితభావం, కృషి అచంచలమైన నిబద్ధతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.రవిమనోహరాచారి, సాదిక్ ఆలీ ఎస్పి సి. ఐ, రమణారెడ్డి ఆర్ఐ, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మోసం.. చంద్రబాబు నైజం : భూమన కరుణాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : మోసం చేయడం చంద్రబాబు నైజం.. అబద్ధాలతో అధికారం చేపట్టిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు ఏడాది గడిచినా ఒక్కటంటే ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు.. అందరినీ మోసం చేశారని వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపించారు. తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంటలో గురువారం 'బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ' రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని భూమన చేతులు మీదుగా ప్రారంభించారు. వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను, కక్ష సాధింపు చర్యలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై అక్రమ కేసులు పెట్టి జైలులో 44 రోజులుగా బంధించారని, అక్రమంగా జైలుకు పంపిన వారి జీవితాలు పతనం కాక తప్పదని హెచ్చరించారు. తమకు అండగా నిలబడి రోడ్డెక్కిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట ఇవ్వడంతో పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన ఎంపీపీలు, జడ్పీటీసీలు, సీనియర్ పార్టీ నేతలు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతి నిధులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రైతులకు అందుబాటులో ఉండి మార్కెట్ కమిటీ అభివృద్ధి పథంలో నడపాలని నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం పుత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా డిఎస్ గణేష్, వైస్ చైర్మన్‌గా లీలావతి, కమిటీ డైరెక్టర్లుగా బాబు నాయుడు, ఆనంగి రమేష్, సుజాత, దామోదరం, అమర్నాథ్, హేమలత, ఉమాశంకర్ రెడ్డి, సుజాత, అమరావతి, గోపాల్, శ్రీదేవి, మహేష్, సౌజన్యలు గా ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభ్యులందరూ కలిసి కట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య, మాజీ ఎంపీపీ ఎలుమలై అమ్ములు, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ యుగంధర్ తదిర నాయకులు పాల్గొన్నారు.

తిరుపతిలో రాయల్ చేనేత వస్త్రాలయం ఎగ్జిబిషన్ ప్రారంభం



ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి శివ శక్తి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలయం ఎగ్జిబిషన్‌ను జనసేన నాయకులు కిరణ్ రాయల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అనేక చోట్ల నుంచి సెలెక్ట్ చేసి చేనేత వస్త్రాలను ఇక్కడికి తీసుకొచ్చారని తెలిపారు. పెడన మంగళగిరి, కలంకారీ వంటి అన్ని రకాల ఇంకా కొన్ని చోట్ల ఉన్న పట్టు కలంకారి, చీరలు అలాగే చుడిదార్లు, యువతి యువకులకు, పెద్దలకునాణ్యతమైన వస్తువులు తక్కువ ధరలో అందిస్తున్నారని తెలిపారు. తిరుపతిలో ఎప్పుడు ఏ ఎగ్జిబిషన్ పెట్టినా, ఆ ఎగ్జిబిషన్ తిరుపతికి ప్రజలు ఆదరిస్తారన్నారు. ఈ నెల ఆగస్టు ఒకటో తేదీ నుంచి పదో తారీకు వరకు ఈ ఒక్క ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచి నాణ్యమైన బట్టలు వస్తువులు తక్కువ ధరకే దొరుకుతున్నయని, పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో షాప్ యాజమాన్యం జగన్మోహన్, దితేంద్ర, శ్రీకాంత్,జనసేన నేతలు పాల్గొన్నారు.

రేపు ఎంబియూలో కాన్వొకేషన్, గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి - రామచంద్రపురం (చంద్రగిరి): రంగంపేట, యంబియు రెండవ కాన్వొకేషన్, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజ్ 14వ గ్రాడ్యుయేషన్ డే లను శనివారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంబియూ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సారధి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. యంబియు ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాజ్యసభ సభ్యులు ప్రఫుల్ పటేల్ హాజరవుతున్నారని, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తున్నట్లు తెలిపారు. విశిష్ట అతిథులుగా ప్రో-ఛాన్సలర్ మంచు విష్ణు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు వినయ్ మహేశ్వరి, వైస్-ఛాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక అతిథులుగా పద్మభూషణ్ అవార్డు గ్రహీత, జాతీయ విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పాల్గొంటున్నారని తెలిపారు. యంబియు ద్వారా 866 మంది విద్యార్థులు, శ్రీ విద్యానికేతన్ ఇంజనీరింగు కాలేజ్ నుండి1698 మంది విద్యార్థులు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందుకోబోతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంగీత విద్వాంసుడు ఆనందన్ శివమణికి, విశిష్ట రాజకీయ నాయకుడు, ప్రముఖ పాత్రికేయుడు, మహారాష్ట్రకు చెందిన లోక్ మత్ పత్రిక అధ్యక్షుడు విజయ్ జవహర్ దార్డాకు మోహన్ బాబు విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు.

ఆడిట్ నిర్వహణతో పారదర్శకత

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం, వెలుగు కార్యాలయంలో గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా ఎంపిక చేయబడిన వారి ఆర్ఐఎస్ అండ్ కో సంస్థ ద్వారా వచ్చిన ఆడిటర్లు కార్తికేయ, నారాయణ రెడ్డి లు మండల మహిళా సమాఖ్య, మండలం లోని అన్ని గ్రామ సమాఖ్యల బహిర్గత ఆడిట్ గురువారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల మహిళా సమాఖ్య లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో కమ్యూనిటీ ఇన్వెస్ట్ మెంట్ ఫండ్ 1 కోటి 44 లక్షలు అప్పు నిల్వలు ఉండగా 1 కోటి 13 లక్షల డిమాండ్‌కి 100 శాతం రికవరీ రావడం జరిగింది. ఉన్నతి (ఎస్, ఎస్‌టి సబ్ ప్లాన్) లో 2 కోట్ల 97 లక్షలు అప్పు నిల్వలు ఉండగా డిమాండ్ 84 లక్షల 52 వేలుకు గాను 78 లక్షల 78వేలు వసూళ్లతో 93 శాతం రికవరీ రావడం జరిగింది. స్త్రీ నిధి 22 కోట్ల 13 లక్షలు అప్పు నిల్వలు ఉండగా డిమాండ్ 5కోట్ల 47 లక్షల 69 వేలుకు గాను 5కోట్ల 46 లక్షల 64 వేలు రికవరీ తో 99.81 శాతం చెల్లించడం జరిగింది. అదేవిధంగా మండలంలోని 41 గ్రామ సంఘాలు ఆడిట్ పూర్తి చేశారు. ఈ నివేదికలు వచ్చిన వెంటనే అన్ని గ్రామ సంఘాలు వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించి వసూళ్ళ చెల్లింపులు, ఆదాయ వ్యయాలు లాభనష్టాలతో పాటు సంఘం వారీగా పొదుపులు, అప్పులు వివరాలు తెలియజేస్తామనిని తెలిపారు. ఆడిట్ నిర్వహణతో పారదర్శకత పెరిగి, మహిళాభివృద్ధికి ఋణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఏపియం మునెయ్య తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ సిసి గెరటారెడ్డి, సిసిలు వెంకటరత్నం, వీరజన్నప్ప, పయని, జీవ, అకౌంటెంట్లు గిరిజ, శిరీష, యంఎస్ లీడర్లు శ్వేత, భారతి, వివోఏలు పాల్గొన్నారు.

పుత్తూరు సీఐగా శేఖర్ రెడ్డి



ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ సీఐగా కె.ఆర్ శేఖర్ రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న సీఐ సురేంద్ర నాయుడు చిత్తూరు విఆర్‌కి బదిలీ అయ్యారు. ప్రస్తుతం కలికిరి లో పనిచేస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై పుత్తూరు సిఐగా శేఖర్ రెడ్డి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

తహశీల్దారు జయరాములు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: నారాయణవనం తహశీల్దారుగా ఎం.జయరాములు సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కోనేటి ఆది మూలం, శ్రీ కాళహస్తి ఆర్.డి.ఓ భాను ప్రకాష్‌లు కొనియాడారు. గురువారం నారాయణ వనం, సిద్దార్థ కళాశాల సెమినార్ హాల్‌లో జయ రాములు ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి నాయక ఎన్నిక, ప్రమాణ స్వీకారోత్సవం



ప్రజాశక్తి - తిరుమల :తిరుపతి, శివ జ్యోతి నగర్, శ్రీ చైతన్య పాఠశాలలో ప్రస్తుత విద్యా సంవత్సరానికి విద్యార్థి నాయకులను ప్రత్యక్ష ఎన్నిక పద్ధతిలో ఎన్నుకోవడం జరిగింది. గురువారం నిర్వహించిన ఈ ఎన్నికలలో గెలిచిన విద్యార్థి నాయకులను పాఠశాల ఆవరణలో ముఖ్యఅతిథులచే పరిచయం, బ్యాడ్జిల బహూకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహిళా పోలీస్ స్టేషన్ సిఐ తమీమ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే మంచి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న అలిపిరి పోలీస్ స్టేషన్ ఎస్సై అజిత మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత భద్రత, స్వీయ రక్షణ కోసం తగు శిక్షణను పొందాలన్నారు. ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ ఎన్నికైన విద్యార్థులు అందరూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులకు శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సురేష్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డాక్టర్ మోహన్ బాబు, డీన్ రాజశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన సాయి ప్రసాద్ రెడ్డి



ప్రజాశక్తి-కోట : నెల్లూరులో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డితో ములాఖాత్, మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిలను పరామర్శల నేపథ్యంలో గురువారం నెల్లూరుకు విచ్చేసిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనలో భాగంగా కోట మండలం చెందోడు పంచాయతీ పంచాయతీ, గూడూరు నియోజకవర్గం యువజన నాయకులు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చిన కూడా అలాంటి జన సమూహంలో వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి సెల్ఫి తీసుకున్నారు. అనంతరం చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్ని జిమ్మిక్కులు చేసిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి వైపు పయనించే ప్రజలును ఆపలేరని తెలిపారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం సరికాదన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రభుత్వ సమీకృత బాలుర ఎస్సీ హాస్టల్ విద్యార్థులు స్కూలుకు వెళ్లి తిరిగి వచ్చేలా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు గురువారం డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. దేవస్థానం తరపున నర్సింగ్ కళాశాలకు వినియోగిస్తున్న బస్సు నే హాస్టల్ విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పూట పంపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కోగిల చందు కోరారు. శివ, అభి, జయప్రకాష్ పాల్గొన్నారు.

వాకాడు మండల తహశీల్దార్ సస్పెన్షన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: వాకాడు మండల తహశీల్దార్ కార్యాలయంలో విఆర్వోగా పని చేస్తున్న మహిళా ఉద్యోగినిని సంవత్సర కాలంగా మానసికంగా, లైంగిక వేధింపులు చేస్తున్న వాకాడు మండల తహశీల్దార్‌ను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సదరు తహశీల్దారు మహిళా ఉద్యోగిని ఫోన్ కాల్స్, వాట్సాప్ సందేశాల ద్వారా వేదింపులు గురి చేసేవాడని, దీనిపై పత్రికల్లో కోరిక తీర్చావంటే కోరింది ఇస్తా అనే శీర్షికతో కథనం వెలువడింది. అలాగే సదరు మహిళా విఆర్ఓ జిల్లా కలెక్టర్‌కు ఈ విషయంపై ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన కలెక్టర్ విచారణ జరిపి విషయం వాస్తవమని తెలియడంతో, తహశీల్దార్ రామయ్యను విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్డీసీ రోజ్ మాండ్‌ను విచారణ అధికారిగా నియమించారు.

ఉన్నత పాఠశాలో ఎండిఎం విచారణ

ప్రజాశక్తి -ఏర్పేడు : మధ్యాహ్న భోజనం తయారీకి వేలం అని జూలై 29న ప్రధాన పత్రికలో ప్రచురించినందున జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ ఆదేశాల మేరకు ఏర్పేడు మండల విద్యాశాఖాధికారి2 ఏ. దయాకర్ రావు గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునగల పాళెంలో విచారణ నిర్వహించారు. ఈ విషయానికి సంబంధించి ఎలాంటి సమాచారం తనదృష్టికి రాలేదని ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ తెలియజేశారు.

కుస్తీ పోటీలలో రాణించిన ఎస్పిడబ్ల్యూ విద్యార్థినులు

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినిలు జులై 26 నుంచి 29 వరకు చతీస్ ఘడ్ రాష్ట్రంలో వసంత్ విహార్ బిలాస్ పూర్ లోని బత్రాయ్ ఇండోర్ స్టేడియంలోని5వ జాతీయ గ్రాప్లింగ్ (కుస్తీ) ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో గెలుపొంది బంగారు, కాంస్య పతకాలు సాధించిన విద్యార్థినిలందరిని కళాశాల ప్రిన్సిపల్ డా సి.భువనేశ్వరి అభినందించి జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో పోరాట పటిమతో మిగతా క్రీడల్లో కూడా రాణించి, రాష్ట్రానికి, కళాశాలకు, తితిదే కి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించి, శిక్షణ ఇచ్చిన కోచ్ సాయిసమితిని అభినందించారు. మిగతా క్రీడల్లో కూడా కళాశాలకు మరెన్నో పతకాలు తీసుకురావాలని ప్రోత్సహించారు. గెలుపొందిన విద్యార్థినిలందరిని అధ్యాపకులందరూ ప్రశంసించారు.



గెలుపొందిన విద్యార్థినిల వివరాలు :ఇ.సౌమ్య (నోగి)బంగారం (జి) కాంస్యం, సీనియర్ సి ఇ సి ఆర్. లక్ష్మి లావణ్య (నోగి) వెండి , సీనియర్ సి ఇ సి, ఆర్.దీపిక (నోగి) కాంస్యం , సీనియర్ సి ఇ సి, కె.శశి రేఖ (నోగి) కాంస్యం , సీనియర్ సి ఇ సి, ఎ.దీక్ష (నోగి) కాంస్యం , సీనియర్ సి ఇ సి ఎస్.పూజ(నోగి) కాంస్యం , సీనియర్ హెచ్ ఇ సి, జి.పూజ శ్రీ (నోగి) కాంస్యం , సీనియర్ బైపీసీ ఎస్.వైష్ణవి (జి) కాంస్యం , సీనియర్ సి ఇ సిలు పతకాలు సాధించారు.

నేడు ఝాన్సీ లక్ష్మీబాయికి సన్మానం

ప్రజాశక్తి -వెంకటగిరి:స్థానిక తెలుగుగంగ కార్యాలయంలో 30 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొని, సీనియర్ సహాయకురాలిగా ఉద్యోగ విరమణ చేసిన ఝాన్సీలక్ష్మి బాయిని శుక్రవారం సన్మానిస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. సహచర సిబ్బంది చిరంజీవి, నరసయ్య, బాబురావు, గణేష్‌లు ఆమె సన్మాన సభకు అందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఆమె టైపిస్టుగా ఉద్యోగ బాధ్యతల్లో చేరి, సీనియర్ సహాయకురాలిగా బాధ్యతలు నిర్వహించి, అధికారుల దగ్గర మంచి పేరు తెచుకున్నట్టు తెలిపారు.

పుత్తూరు డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : 2025- 26 విద్యా సంవత్సరానికి, పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరబోయే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిఏ ఎకనామిక్స్, బిఏ పొలిటికల్ సైన్స్, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్ స్సి మ్యాథమెటిక్స్, బీఎస్సీ బాటని, బీఎస్సీ జువాలజీ, బీఎస్సీ కెమిస్ట్రీ, బిఎస్సి ఫిజిక్స్, బిఎస్సి కంప్యూటర్ సైన్స్ తదితర కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాలలో ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, వర్చువల్ తరగతి గదులు ఉండటం వల్ల ప్రాక్టికల్ జ్ఞానాన్ని విద్యార్థులు పొందవచ్చని తెలిపారు. డాక్టరేట్ విద్యార్హత గల అధ్యాపకుల సేవలను విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని, డిగ్రీలో చేరదలిచిన విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు రెండు సెట్లు జిరాక్స్ కాపీలు తీసుకొని కళాశాలలో సంప్రదించాలని తెలియజేశారు.

జీవిత బీమా.. భవితకు ధీమా

ప్రజాశక్తి-ఏర్పేడు:కేంద్ర ప్రభుత్వం, బీమా సంస్థలు ప్రజలకు రక్షణ కల్పించడంతోపాటు వారి భవితకు, ఆర్థిక భద్రతకు ఎంతగానో దోహదపడుతున్నాయని, సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్టలపై అప్రమత్తంగా ఉండాలని పాపానాయుడుపేట బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ ఏర్పాటు చేసిన జన సురక్ష ప్రోగ్రాంలో జోనల్ డీజీఎం సూర్యప్రకాశరావు పేర్కొన్నారు. సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ పిఎం ఎస్బివై, పిఎం జెజె బివై, ఏపీ వై పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వీటి ద్వారా సహజ మరణం, యాక్సిడెంట్ సంభవిస్తే రూ.4 లక్షలు వరకు లబ్ధి పొందే అవకాశం ఉందని తెలియజేశారు. బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రజలకు అకౌంట్స్ నామినేషన్ ప్రక్రియ కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ డీజీఎం సూర్య ప్రకాష్ రావు, పాపా నాయుడు పేట బ్రాంచ్ యుబిఐ మేనేజర్ సతీష్, శ్రీకాళహస్తి సిఎఫ్ఎల్ కౌన్సిలర్ చిగురుపాటి కిరణ్, డక్కిలి వినోద్ కుమార్, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకులు భద్రత ప్రమాణాలు పాటించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :బ్యాంకులు పటిష్టమైన భద్రత ప్రమాణాలు పాటించాలని గూడూరు డీఎస్పీ గీతా కుమారి పేర్కొన్నారు. గూడూరులోని పలు బ్యాంకులను పరిశీలించి సూచనలను అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల్లో నిరంతరం సి.సి కెమెరాలు, అలారం సిస్టమ్, సెక్యూరిటీ గార్డ్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త వహించాలన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-ఏర్పేడు: కుక్కలగుంట పంచాయతీ, పాయల్ సెంటర్‌లో ఇటీవల బోర్ మోటారు మరమ్మత్తులకు గురి కావడంతో తాగునీటికి అంతరాయం ఏర్పడింది. టిడిపి మండల అధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడు చొరవతో అధికారుల స్పందించి బోరు మోటారు మరమ్మతులు చేయించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి రామచంద్రపురం(చంద్రగిరి) శ్రీకృష్ణదేవరాయల జయంతిని ప్రభుత్వం, టీటీడీ అధికారకంగా నిర్వహించాలని రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రాయల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం రాయల్ కోటలో రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నిర్వహించిన పాదయాత్ర దిగ్విజయంగా సాగింది. ఈ సందర్భంగా రాయల్ పూపుల్స్ ఫ్రంట్ సెంట్రల్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ చంద్రగిరిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీకృష్ణదేవరాయలు జయంతిని నిర్వహించని పక్షంలో ధ్యమిస్తామని హెచ్చరించారు. చంద్రగిరి రాయలకోట నుండి పాదయాత్రగా వెళ్లి అలిపిరి చేరుకొని అలిపిరి పాదాల వద్ద కొబ్బరికాయలు కొట్టి తదుపరి టిటిడి పరిపాలన భవనం ఇఒ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇచ్చారు.

ఉద్యోగ విరమణ అరుదైన అనుభూతి

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు సెనేట్ హాల్లో గురువారం విశ్వవిద్యాలయంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన 67 మంది బోధనేతర ఉద్యోగులను సన్మానించారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడులు ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బోధనేతర సిబ్బంది అధ్యక్ష , కార్యదర్శులు శ్రీధర్, సుబ్రమణ్యం, డిప్యూటీ రిజిస్ట్రార్ చంద్రయ్య, సునీత, విశ్వవిద్యాలయ బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధికి సహాయపడాలి

ప్రజాశక్తి - నాయుడుపేట: పి4 కార్యక్రమంలో భాగస్వాములై, పేద కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహాయపడాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా పిలుపునిచ్చారు. గురువారం మేనకూరు సెజ్‌లోని పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద కుటుంబాన్ని దత్తత తీసుకోవడం, వారిని స్వయం-సమృద్ధివైపు నడిపించడం, విద్య,ఉపాధి, ఆర్థిక స్థిరత్వంలో వారికి మార్గ నిర్దేశం చేయడం ఉంటుందన్నారు. ఇందులో పిల్లల విద్య, చిన్న వ్యాపారానికి మద్దతు ఇవ్వడం, లేదా గ్రామంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం వంటివి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మేనకూరు సెజ్ కమీషనర్ డాక్టర్ కన్నలి తిరుపాల్,సెజ్ బిల్ కలెక్టర్ శ్రీనివాసులు, కంపెనీ హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

ఆంక్షలు అభిమానాన్ని అడ్డుకోలేవు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: ఆంక్షలు, అడ్డంకులు, అవరోధాలు, పోలీసులచే కొట్టించడం...ఇవేవీ అభిమానాన్ని అడ్డుకోలేవని జగనన్న అభిమానులు ఈ రోజు నిరూపించారని వైఎస్‌ఆర్‌సిపి చిత్తూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. పద్మావతిపురంలోని ఆయన నివాసం వద్ద గురువారం విలేకరులతో మాట్లాడుతూ అభిమానుల రాకను అడ్డుకోవడం అన్యాయానికి పరాకాష్ట అన్నారు. జగన్‌ను అడ్డుకోవడం ఎవరి వల్లా కాదని తెలుసుకోవాలన్నారు.

తిరుమలలో రీల్స్ చిత్రీకరణపై టీటీడీ హెచ్చరిక

ప్రజాశక్తి - తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయం ముందు, మాడ వీధుల్లో ఇటీవల కొంతమంది వెకిలి చేష్టలు చేస్తూ, నృత్యాలు ప్రదర్శిస్తూ వీడియోలు (రీల్స్) చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తున్నట్లు టీటీడీ దృష్టికి వచ్చింది. ఆధ్యాత్మిక క్షేత్రంలో ఇలాంటి అభ్యంతరకర చర్యలు అనుచితమని అధికారులు తెలిపారు. తిరుమల క్షేత్రం భక్తి, ఆరాధనలకు నిలయమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని సూచించారు. శ్రీవారి దర్శనార్థం వచ్చే లక్షలాది మంది భక్తుల మనోభావాల పట్ల గౌరవం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. టీటీడీ విజిలెన్స్, సెక్యూరిటీ సిబ్బంది ఇలాంటి వీడియోలు చిత్రీకరించేవారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. తిరుమల పవిత్రతను భంగం కలిగేలా వ్యవహరించే వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

కలంకారీకి అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:శ్రీకాళహస్తికి తలమానికంగా ఉన్న కలంకారి కళను కాపాడుకునేందుకు తొలి ప్రాధాన్యతనిస్తానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. భానోదయ కలంకారీ 15 వ వార్షికోత్సవం వేడుకలకు గురువారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరి ప్రసాద్ కూడా పాల్గొన్నారు. శ్రీకాళహస్తి అంటే ఎవ్వరికైనా గుర్తొచ్చేవి రెండు మాత్రమేనని ఎమ్మెల్యే అన్నారు. ఒకటి శ్రీకాళహస్తీశ్వరాలయం కాగా, రెండోది కలంకారీ అని తెలిపారు. కలంకారీ అభివృద్ధికి తనవంతు సాయపడతానని తెలిపారు.

వ్యాపారులకు ఇబ్బందులుండవు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :కూటమి ప్రభుత్వ పాలనలో వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని గురువారం పట్టణ నాలుగు మాడ వీధుల్లో నిర్వహించారు. ప్రతి దుకాణానికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. వ్యాపార అభివృద్ధికి అవసరమైన సూచనలు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో లాగా వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టే సంస్కృతికి తెర తీయమని స్పష్టం చేశారు. పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

ఎమ్ఈఓ 1గా బాధ్యతలు చేపట్టిన శిరీష

ప్రజాశక్తి -కోట : కోట మండలం, స్థానిక ఎంఈఓ కార్యాలయంలో ఎమ్ ఈ ఓ 1గా గురువారం శిరీష బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంఈఓ దారా మస్తానయ్య, తదితర సిబ్బంది ఆమెను సత్కరించి ఆహ్వానం పలికారు. ఆమె పెళ్లకూరు హై స్కూల్ నుండి కోట ఎంఈఓ కార్యాలయానికి ఎంఈఓ 1 గా రావడం జరిగింది. అదేవిధంగా ఇప్పటివరకు కోట లో ఇంచార్జి ఎమ్ ఈ ఓ 1 గా విధులు నిర్వహించిన శైలజ ఓజిలి మండలానికి వెళ్లడం జరిగిందని ఎంఈఓ 2 దారా మస్తానయ్య తెలియజేశారు.

ముక్కంటిని దర్శించిన పులివర్తి నాని

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గురువారం కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వేద పండితులు ఆశీర్వచనాలు పలికి ముక్కంటి తీర్థప్రసాదాలు, జ్ఞాపికలు అందజేశారు.

శ్రీపతి కుటుంబానికి ఇన్సూరెన్స్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: విధుల నిర్వహణలో మృతి చెందిన శ్రీపతి కుటుంబానికి ఎస్బిఐ అధికారులు ఇన్సూరెన్స్ నగదును గురువారం అందజేశారు. ఎస్వీ యూనివర్సిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ ప్రదీప్ కుమార్ శ్రీపతి ఇటీవల మృతి చెందిన విషయం విదితమే. ఆయన తన అకౌంట్‌కి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన స్కీంని చేసుకోవడం వల్ల, ఆయన మరణానంతరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్వి యూనివర్సిటీ బ్రాంచ్ వారు ఆయన భార్య సుమిత్రకి 2 లక్షలు రూపాయలు ఇన్సూరెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ దేవేందర్ నాథ్, అకౌంటెంట్ రుక్మాజీరావు, రవీంద్రనాథ్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నరసింహులు సేవలు అమూల్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రిలో 34 సంవత్సరాల పాటు రోగులకు సేవలు అందించిన కల్లూరు నరసింహులు సేవలు అమూల్యమైనవని ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్యాంబాబు పేర్కొన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో డ్రెస్సెర్, నర్సింగ్ ఆర్డర్లీగా వుంటూ, ఆర్థో, ఎమర్జెన్సీ విభాగంలో వేలాది మందికి సేవలు అందించిన నరసింహులు గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, బంధువులు సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.

మణింద్రం ఎంపిటిసీ ఎన్నికలకు మూడు నామినేషన్లు..!



ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని మణింద్రం ఎంపీటీసీ సెగ్మెంట్ ఎన్నికలకు గురువారం మూడు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి లక్ష్మీకాంత్ తెలిపారు. మండలంలోని మణింద్రం గ్రామానికి చెందిన విశాలాక్షి, అత్తికుప్పం గ్రామానికి చెందిన అరుణ, ఇద్దరు టిడిపి తరుపున, ఆకందగానపల్లి గ్రామానికి చెందిన అర్పిత వైసిపి తరుపున మూడు నామినేషన్లను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్లు అందజేశారు. కాగా శుక్రవారం సాయంత్రం ఐదు గంటల లోపు నామినేషన్లు దాఖలు చేసేవారు చేయాలన్నారు. స్థానిక పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సీసీ కెమెరాలతో పర్యవేక్షించి సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

టూరిజం కారిడార్‌గా చిత్తూరు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు ఎన్టీఆర్ జలాశయం వద్ద త్రివేణి సంగమం, పుష్కర ఘాట్, అష్ట దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపడతామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం చిత్తూరు స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు అధ్యక్షుడు తాండవ మూర్తి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి చిత్తూరు నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రణాళిక అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కలవకుంట ఎన్టీఆర్ జలాశయం వద్ద ఘాట్ నిర్మించి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. వావిల్ తోట దగ్గర శివ, వైష్ణవ ఆలయ పునరుద్ధరణ, కలవకుంట వద్ద 108 అడుగుల శివ విగ్రహం, త్రివేణి సంగమం, పుష్కర ఘాట్ నిర్మాణం, చోళ రాజులకాలంలో నిర్మితమైన శివ, వైష్ణవ దేవాలయాల పునరుద్ధరణ, చిత్తూరులోని నాలుగు ప్రధాన కూడలి ప్రాంతాల్లో నెమలి, గరుడ, నంది విగ్రహ కూడలి ఏర్పాటు చేస్తామన్నారు. చిత్తూరులో యూనివర్సిటీ ఏర్పాటు, నగరం సమీపంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు అయ్యిందని, అడవిపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు 100శాతం పూర్తి చేయడం, మామిడి రైతులకు సబ్సిడీ అమౌంట్ నిధుల కొరత లేకుండా చూడటం, శ్రీవాణి నిధులతో దేవాలయాల నిర్మాణానికి తోడ్పాటు వంటి అంశాలను స్మార్ట్ సిటీ డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చిత్తూరును టూరిజం కారిడార్‌గా అభివృద్ధి చేయడానికి స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రణాళికను టూరిజం మేనేజర్ గౌరీకి స్మార్ట్ సిటీ సభ్యులు అందజేశారు. చంద్రబాబు, వరదరాజులు, శివకుమార్, అశోక్, రషీద్, నాగేంద్ర, జనార్ధన్, వెంకటేష్ పాల్గొన్నారు.

నేడు జిల్లాలో మంత్రి పర్యటన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి 1వ తేదీ శుక్రవారం జిల్లాలో పర్యటించినున్నారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి తన పర్యటనలో భాగంగా జూలై 31న సాయంత్రం 6.30 గంటలకు చిత్తూరు జిల్లా పలమనేరులోని స్థానిక ఎమ్మెల్యే గృహానికి విచ్చేసి రాత్రిబస చేస్తారని తెలిపారు. 1న పలమనేరులో సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమంతో పలు కార్యక్రమంలో పాల్గొంటారని, సాయంత్రం 4 గంటలకు పలమనేరు నుండి రోడ్డు మార్గాన బయలుదేరి తిరుపతి వెళ్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.